మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :281 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 12-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు



లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బిల్లును లోక్‌సభలో కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టారు. అక్రమచొరబాటుదారులకు కఠిన శిక్షలు విధించేలా చట్టం రూపొందించింది ప్రభుత్వం. భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష.. రూ.5 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. అక్రమంగా పాస్‌పోర్టులు, వీసాలు పొందితే చర్యలు తీసుకోవచ్చు. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ అధికారులకు మరిన్నిఅధికారాలు అప్పగిస్తూ బిల్లును రూపొందించారు. తాజా బిల్లు ప్రకారం వారెంట్ లేకుండానే అరెస్ట్ చేసే అధికారం ఇమ్మిగ్రేషన్ అధికారులకు సంక్రమించనున్నాయి. భారత్‌లో ఇప్పటికీ బ్రిటీష్ కాలం నాటి ఇమ్మిగ్రేషన్ చట్టాలనే ప్రభుత్వాలు అమలు పరుస్తూ వస్తున్నాయి.

2లో

## తెలంగాణ గ్రూప్ 2 ఫలితాలు విడుదల.




హైదరాబాద్, మార్చి 7: టీజీపీఎస్సీ గ్రూప్ 2 అభ్యర్థులకు శుభవార్త. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన గ్రూప్ 2 పరీక్షల ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం (మార్చి 11) మధ్యాహ్నం 3 గంటలకు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. గ్రూప్ 2 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్స్ లిస్ట్‌ను %ఱ‡ఱూజ% అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేసింది. మార్కులతోపాటు అభ్యర్థుల %బావీ=% షీట్స్‌ను కూడా వెబ్‌సైట్ లో కమిషన్ అందుబాటులో ఉంచింది. ఇక గ్రూప్ 2 ఫైనల్ ఆన్సర్ కీతో పాటు టాపర్స్ లిస్ట్‌ను కూడా టీజీపీఎస్సీ అధికారులు విడుదల చేశారు.కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీజీపీఎస్సీ 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి సంబంధించి గత ఏడాది డిసెంబరు 15, 16 తేదీల్లో 368 కేంద్రాల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే.

2లో




2014లో ఆంధ్రప్రదేశ్ విడిపోయి.. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జల జగడం 2.%వా% మొదలైంది. మా రాష్ట్రం సంగతేంటని తెలంగాణ నిలదీయడంతో కొత్తగా గైడ్‌లైన్స్ రాసుకోవాల్సి వచ్చింది. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని.. రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా.. ఓ ఎపెక్స్ కమిటీని వేయాలని ప్రతిపాదించింది విభజన చట్టం. ఆ సంగతి కాస్త పక్కనపెడితే.. ఇప్పటికీ నీళ్ల వాటాల విషయంలో నేతల మాటలతో జలవివాదం జటిలమవుతూనే ఉంది. సీఎం రేవంత్ %-% మాజీమంత్రి హరీష్ రావు మధ్య ప్రాజెక్ట్‌ల సెంట్రిక్‌గా మాటల యుద్ధం పీక్స్‌కి వెళ్తూనే ఉంది. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలన సక్రమంగా చేసి ఉంటే ఇప్పుడీ కష్టాలు ఉండేవి కావన్నారు సీఎం రేవంత్. ఈ కామెంట్లపై స్పందించిన హరీష్ రావు.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువంటూ కౌంటర్ ఇచ్చారు.పోతిరెడ్డిపాడుపై కేసీఆర్, జగన్ కలిసి గతంలో నాటకాలు ఆడారని విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక నగరిలో రోజా ఇంటికి వెళ్లిన కేసీఆర్.. ఆమె పెట్టిన చేపల పులుసు, రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమను చేస్తానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి.. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రూట్‌లోనే వెళ్తున్నారు హరీష్‌రావు. అదే చేపల పులుసును ఇప్పుడు హైలైట్ చేస్తున్నారు. కృష్ణానదిలో ఏపీ నీళ్లు తరలించుకుపోతుంటే%ా% ప్రజాభవన్‌కు సీఎం చంద్రబాబును పిలిచి ఆయన అడుగులకి మడుగులు ఒత్తింది రేవంత్ రెడ్డి కాదా అని నిలదీశారు హరీష్. మరోవైపు మంత్రి ఉత్తమ్ దంపతులు కుటుంబ సమేతంగా చంద్రబాబు ఇంటికెళ్లి చేపల పులుసు తిన్నది నిజం కాదా అన్నారు.సందర్భం ఏదైనా నేతల నోట మళ్లీ మళ్లీ చేపల పులుసు ఘాటెక్కిస్తూనే ఉంది. ఈ ఘాటు ఎక్కడిదాకా వెళ్తుంది..? ఎవరి నషాళానికెక్కిస్తుందో చూడాలి.

## కేసీఆర్ జీతం నిలిపివేయండి..
## కాంగ్రెస్ ఫిర్యాదు



హైదరాబాద్, మార్చి 11: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ) ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు. అలాగే ఇన్ని రోజులు కేసీఆర్‌కు ఇచ్చిన జీతాన్ని కూడా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత 14 నెలల నుంచి ఆయనకు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని.. అందువల్ల ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని హస్తం నేతలు లేఖలో కోరారు. ప్రజల సొమ్మును కేసీఆర్ జీతంగా వాడుకుంటున్న నేపథ్యంలో వేతనాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్



నిజామాబాద్: పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు.క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని కవిత విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు

2లో

## ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1,2,3 ఫలితాలను నిలిపి వేయాలి



హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫరీక్షా ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగడిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని అన్నారు. అప్పటి వరకు ఎటువంటి నియమాకులు చేపట్టొదని, అలా కాకుండా ముందుకు వెళితే కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. సోమవారం గ్రూప్ 1, 2, 3 ఫరీక్షా ఫలితాలను

2లో

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్



%తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారంలోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ పూర్తి చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మూడు, నాలుగేళ్లలోగా పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు తాము వడ్డీలు కట్టడానికే సరిపోతుందని ఆయన విమర్శించారు. వడ్డీ కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి. ఓర్వలేకనే తమపై విమర్శలు చేస్తున్నారని పొంగులేటి ఆరోపించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారం రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. లబ్దిదారుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందులో భాగంగా మళ్లీ విడతలో అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు. తెలంగాణ

2లో

# లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు

వాటిలోని లోపాలు దేశ భద్రతకు ముప్పుగా వాటిల్లుతున్నాయి. గత కొన్నాళ్లుగా దేశంలోకి అక్రమ వలసలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జార?ండ్, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోకి బంగ్లాదేశీయులు అక్రమంగా చొరబడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కేంద్రం 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఆ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర కూడా వేసింది. ఇప్పటికే ఉన్న వలసవాద చట్టాల స్థానంలో 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు, 2025'ను తీసుకొచ్చింది ప్రభుత్వం. పాస్‌పోర్ట్ (ఎంట్రీ ఇన్‌టూ ఇండియా) యాక్ట్, 1920బీ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్, 1939బీ ఫారినర్స్ యాక్ట్, 1946బీ ది ఇమ్మిగ్రేషన్ (క్యారియర్స్ లయబిలిటీ) యాక్ట్, 2000 వంటి చట్టాలు అమల్లో ఉన్నాయి. వీటిని స్వాతంత్ర్యానికి ముందు అమల్లోకి తెచ్చారు. ప్రపంచ యుద్ధాలు, అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీటిని రూపొందించారు. వీటిలోని నిబంధనలు ఒకదానికి ఒకటి విరుద్ధంగా ఉన్నాయి. దీంతో చట్టపరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే లోపాలను సవరించి ఇప్పటికే ఉన్న చట్టాల స్థానంలో ఒక సమగ్రమైన కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది.

# ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1,2,3 ఫలితాలను నిలిపి వేయాలి

నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరై మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1న అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, 2, 3, హెచ్‌డబ్యూఓ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపి వేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని, తర్వాత శాంతియుత ధర్నాలు. రాస్తారోకోలు, తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముట్టడి చేపడతామన్నారు. రిలే దీక్షల్లో తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పృథ్వీరాజ్‌యాదవ్, తెలంగాణ విఠల్, సయ్యద్, ఇస్మాయిల్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్, గజ్జెల రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గుడ్ న్యూస్

ప్రభుత్వం ఇటీవలే రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించింది. వాటిని వేర్వేరుగానే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నారాయణపేట జిల్లాలోని అప్పకపల్లెలో ఇందిరమ్మ ఇళ్లకు ఫిబ్రవరి 21న సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల నుంచి ఇప్పటికే అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం వారిలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. తొలి విడతలో 72,045 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయం అందించనున్నారు.

# స్వచ్ఛమైన నీటితో దుర్గం చెరువు కళకళలాడాలి : బల్దియా కమీషనర్ ఇలంబర్తి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి ఐటి జోన్ లో అత్యంత కీలకమైన దుర్గం చెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడేలా తీర్చిదిద్దాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. చెరువులోకి చేరే మురుగునీటికి పూర్తిగా చెక్ పెట్టి, వర్షపు నీరు వచ్చేలా పూర్తిస్థాయి వ్యవస్థను అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,జలమండలి ,ఎస్ ఎన్డీపీ విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు .ఎస్ ఎన్ డి పి ఆధ్వర్యంలో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పురోగతిని ఆయన పరిశీలించారు .అనంతరం బల్దియా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ మురుగనీటిని దారి మళ్లించేలా పటిష్టమైన డ్రైనేజీల నిర్మాణానికి సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. భవిష్యత్తులోనూ మురుగునీటి పరిమాణాన్ని తట్టుకునేలా తగినంత మోతాదులో పైపుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు .వర్షపు నీరు స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ ద్వారా చెరువులోకి చేరేలా పటిష్టమైన నాన్యమైన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు .దుర్గం చెరువు లో పరిశుభ్రమైన జలాలు నింపి ఆహ్లాదకరమైన పరిసరాలను నగర ప్రజానీకానికి అందించేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని కమీషనర్ తెలిపారు .పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులను బల్దియా కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు.

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన మాదాపూర్ నవభారత్ కాలనీ వాసులు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం హౌ పీఏసీ హౌ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై పీఏసీ హౌచైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నవభారత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలలో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని, అవసరమున్న చోట భూగర్భ హౌపైప్ లైన్లు వేయాలని , వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే హౌగాంధీ మాట్లాడుతూ త్వరలోనే నవభారత్ నగర్ కాలనీలో పర్యటిస్తానని, కాలనీలలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి సమస్యను



త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను, భూగర్భ హౌపైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , నవ భారత్ నగర్ కాలనీ వాసులు సాదిక్, కలీల్ , గిరీష్ తేజ్ రెడ్డి, %వీం%. సలీం, అఫ్రోజ్, ఉమాదేవి హౌమరియు హౌకాలనీ వాసులు హౌతదితరులు పాల్గొన్నారు.

# నాగినేనిపల్లి గ్రామానికి నూతన ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ...



నమస్తే హైదరాబాద్ : నాగినేని పల్లిగ్రామంలో %ూా% -1 పై ఎన్నో సంవత్సరాల నుంచి లో వోల్టేజ్ సమస్య ఉంది ముఖ్యంగా ఎండాకాలం రాగానేలో వోల్టేజ్ సమస్య వల్ల రైతుల మోటార్లు నడవకపోవడం, కాలిపోవడం, ట్రిప్ అవడం జరుగుతుండే. ఈ సాంక్షన్ పై లో వోల్టేజ్ సమస్య ఉందని ఎమ్మెల్యే గారి చెప్పగానే నూతన 100%ఎఋ% ట్రాన్స్ఫోర్ట్ మంజూరు చేయడం జరిగింది. నాగినేనిపల్లి గ్రామ రైతుల తరఫున ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదములు, ఈ కార్యక్రమంలో కరెంటు ఏఈ, లైన్మెన్, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రూప్ 2 ఫలితాలు విడుదల.

ఈ పరీక్షల ప్రాథమిక ఆన్సర్ 'కీ'ని టీజీపీఎస్సీ ఈ ఏడాది జనవరి నెలలో 17వ తేదీన విడుదల చేసింది. ఆన్సర్ కీ అభ్యంతరాలను జనవరి 22 వరకు స్వీకరించింది. ఇక తుది ఆన్సర్ కీ రూపొందించిన కమిషన్ తాజాగా ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్ 2 పరీక్షలను మొత్తం 4 పేపర్లకు రెండు రోజుల పాటు జరిగాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది దరఖాస్తు చేసుకుంటే పరీక్షకు మాత్రం కేవలం 45.57 శాతమే హాజరయ్యారు. అంటే దాదాపు రెండున్నర లక్షల మంది మాత్రమే అభ్యర్థులు పరీక్ష రాశారు. అప్పటి నుంచి ఫలితాల కోసం ఎప్పుడెప్పుడాని ఉత్కంఠగా ఎదురు చూస్తున్న అభ్యర్థులకు ఈ రోజు తెరపడినట్లైంది.

# రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్

చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని మండిపడ్డారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదని అన్నారు. పసుపు పంటకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారని .. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

# తోటకూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన పల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తోటకూరి దశరథ వారి తల్లి తోటకూరి బుచ్చమ్మ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపల్ల సుందర్ రాంరెడ్డి మృతి చెందిన తోటకూరి బుచ్చమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మాజీ గ్రంథాల డైరెక్టర్ కారు పోతుల బిక్షపతి, తోటకూరి కృష్ణయ్య, లోడంగి వెంకటేశ్వర్లు, తాటి పెళ్లిమహేష్, లకవతు లాలు, కత్తుల సుధాకర్, అనిల్, తదితరులు,పాల్గొన్నారు.

# లక్ష్మాపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 11)
నాగారం మండలం లక్ష్మాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకొని అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల వెంకన్న మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూకల నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లెపాక ఇందిరమ్మ,అంగన్వాడి టీచర్ కవిత, అంగన్వాడి ఆయా లింగమ్మ, సోమక్క విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

నమస్తే హైదరాబాద్ :
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణువంక సుమన్ శ్రీవిద్య ట్రస్టు సహకారంతో సహకారంతో సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు,బాలింతలు,రోగులు, అన్నార్తులు,ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి



పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య,శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ సేవకులు ఆముదాల భారతి, ఒడ్డూరి రాజకుమారి, పోతరాజుల తిరుపతి, ఆరేల్లి కుమార్, ఎస్ డి జిలాని, కాడపాక మహేందర్, మల్లేష్ దాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలగొని సహదేవ్ గౌడ్ జన్మదిన వేడుకలు



పోచారం మార్చి 11 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ అధ్యక్షులు పోలగొని సహదేవ్ గౌడ్ జన్మదిన వేడుకలను పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ సహదేవ్ ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్, సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, బీసీ సెల్ అధ్యక్షులు శాంత కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ మల్లికార్జున రెడ్డి, గోకవరం ఆంజనేయులు గౌడ్, బద్దం నరసింహారెడ్డి, నరేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విజయ రెడ్డి, కురుమన్న కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్



నమస్తే హైదరాబాద్ :
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్.ఆర్.ఇ.జి.యస్. నిధులలో నుండి 15 లక్షల సిసి రోడ్లు పనులను ప్రారంభంచిన మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల తరపున ప్రభుత్వా విప్ బీర్లా ఐలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పెద్ద గ్రామపంచాయతీ కావున అధిక మొత్తంలో సి సి రోడ్లు సైడ్ డ్రైన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్ తజమాజీ ఎంపీటీసి బుడిగే రేణుక పెంటయ్య తాజమాజి సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ బల్ల యాదేష్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్ రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ డొంకేన భాస్కర్ చల్లురి చిన్నపోచయ్య కటకం గణేష్ కలకుంట్ల సంపత్ బతెం బాలరాజు కొన్నే రామచంద్రం తమ్మలి అశోక్ బత్తెమ్ అశోక్ తమ్మలి పెద్దిరాజు కుడుదుల బాలనర్స్ వండే శ్రీను గోళికిరన్ ఆడెపు భాస్కర్ రఘునాథపురం గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# ఫిలాయిపల్లిలో సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రాం





పోచంపల్లి మార్చి 11 (నమస్తే హైదరబాద్)
యాదాద్రి జిల్లా, భూధాన్ పోచంపల్లి మండలం, పిలాయిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో విద్యార్థిని విద్యార్థుల్లో సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రాం అంగన్వాడి సెంటర్ నిర్వాహకురాలు టీచర్ బాణాల మంజుల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతోషంగా వారికి ఇచ్చిన విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ హోదాల్లో ఉన్నటువంటి పిల్లాయిపల్లి గ్రామ పెద్దలు మరియు మాజీ సర్పంచులు కొమ్ము రమేష్ హాజరైనారు.

# మదర్ డైరీ, విజయ డైరీలు బకాయిపడ్డ 85 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే పాల రైతులకు చెల్లించాలి

## మదర్ డైరీ సంస్థ ఆస్తులను నష్టాల పేరుతో విక్రయించవద్దు

నమస్తే హైదరాబాద్ :
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్పాల రైతులకు మదర్ డైరీ నాలుగు బిల్లులు, విజయ డైరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన పాల రైతుల ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా సాగర్ మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద వనరుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమానుగుణంగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయ డైరీ, మదర్ డైరీలు నష్టాల్లోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. దేశీయ పాలను కాకుండా విదేశీ పాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు తీవ్రమైనటువంటి నష్టాలకు గురవుతున్నారని అన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించినటువంటి మదర్ డైరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ యొక్క ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. సంస్థలో అవినీతి పెరిగిపోవడం వల్లనే నష్టాల పాలవుతున్నదని అన్నారు. రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నటువంటి మదర్ డైరీ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేయడంలో తీవ్రంగా విఫలం కావడంవల్లనే సంస్థ నష్టాలకి కారణం అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థని



రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు. సంస్థకు సంబంధించినటువంటి అధికార యంత్రాంగం, సిబ్బంది సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు కావలసినటువంటి చర్యలు చేపట్టాలని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సినటువంటి పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే ఇట్టి సంస్థ, సేకరించిన పాలను విక్రయించే వ్యాపారాన్ని పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లీటర్ పాలకు ఐదు రూపాయల చొప్పున చెల్లించాల్సిన మొత్తాన్ని పాల రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను, పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో జగన్ కు డిమాండ్స్ తో కూడిన మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు గౌడ్, నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మంగ నరసింహులు, బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, చీరిక సంజీవరెడ్డి, కందడి సత్తిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, బబ్బూరి పోశెట్టి, రాగిరి కిష్టయ్య, ర్యాకల శ్రీశైలం, రేసు రామచంద్రారెడ్డి, గన్నెబోయిన విజయభాస్కర్, బోయిన ఆనంద్, ఎదునూరి మల్లేశం, గాడి శ్రీనివాస్, పల్లెర్ల అంజయ్య, మచ్చ భాస్కర్, సిల్వరు ఎల్లయ్య, భీమగాని రాములు, పండాల మైసయ్య, వివిధ గ్రామాల పాల సంఘం చైర్మన్లు రాగిరి శంకర్, ఉడుత జంగయ్య, గవ్వల సిద్ధులు, బాలస్వామి, సామిడి అంజిరెడ్డి, లోతుకుంట మత్స్యగిరి, మజ్జిగ రాజు, ఉగ్గి వెంకటేశం, నాగు క్రాంతి కుమార్, వడ్డే సాయిబాబు, కొండ స్వామి,రాంపల్లి గణేష్, సోములు, రాసాల దేవేందర్, కందగట్ల సాయిరెడ్డి, బూడిద మైసయ్య,, కొలను యాదిరెడ్డి,అశోక్, నరాల చంద్రయ్య, ఎల్లంల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



నమస్తే హైదరాబాద్ : మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి మండలం ఐడిపియల్ ఇంద్రనగర్ కాలనికి చెందిన రవి (38 వయస్సు) ఈ నెల 9వ తారీకు రోజున అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మరణించారు. అతని కుటుంబం భార్య ,ఇంటర్ చదివే అబ్బాయి, టెన్త్ క్లాస్ చదివే అమ్మాయి ఉన్నారు,ఆయన్ మృతి తో కుటుంబ ప్రస్తుత పరిస్థితుల్లో వాళ్ల కుటుంబ భారం మొత్తం అతని భార్య మీద పడింది . విషయం గమనించిన స్థానికంగా ఉన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుట్టపాగ మధు, కొంతమంది యువకులు కాలనీ వాసులు విరాళాలు సేకరించి 52,000 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని చేసి కుటుంబానికి అందించి వారికి అండగా నిలిచారు .వారి యొక్క మానవత హృదయానికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి
- పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

నమస్తే హైదరాబాద్ : :బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఐక్యతతో కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం క్రమక్రమంగా పనిచేస్తూ అనేక సంక్షేమ పథకాలు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 లకు గ్యాస్ పంపిణీ, కల్యాణ లక్ష్మి,షాదిముబారక్,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,మహిళా సంఘాలకు రుణాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజా ప్రభుత్వం అమలు చేసిందని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు.అంతేకాకుండా ఇంటిగ్రేటెడ్ గురుకులంకు 200 కోట్ల రూపాయల బడ్జెట్ మంజూరు చేయించిన ఘనత మన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కే దక్కిందని, పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాతగా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దేనని,అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పై పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ దేశంలో ప్రప్రథమంగా కుల జనగణన సర్వే చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ విషయంలో సమర్థవంతంగా పని చేశారని తెలిపారు.వార్డులోని ప్రతి ఇంటిని సర్వే చేయడం జరిగిందని,రాష్ట్రంలో కుల జన గణన సర్వే చేసినందుకు,30 సంవత్సరాల కాలంలో ఉద్యమ స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని ఖ్యాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులు,పేద ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు అందజేసేలా,వాడలోని సీసీ రోడ్లు డ్రైనేజీ, కావాలని తీర్మానం చేసి హాజరైన కార్యకర్తలు, ప్రజలు సంతకాలు చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి పంపించారు.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఉమ్మడి పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,సమన్వయ కమిటీ సభ్యులు ఒంటేరు రామ్మూర్తి,ఎండి రంజాన్ అలీ, దుబాసి వెంకటస్వామి,మార్క రఘుపతి గౌడ్, పసుల రమేష్,బండి సదానందం గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఒంటేరు చిన్న సారయ్య,బొచ్చు మోహన్,పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు,గడ్డం శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ప్రాణం తీసిన సరదా..

హైదరాబాద్ నగరంలోని గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు మంగళవారం సాయంత్రం %ూ08దీజు+%4929 నెంబర్ గల స్విఫ్ట్ కార్‌లో కళాశాల నుంచి ఇంటికి బయల్దేరారు. అయితే నియో పోలీస్ సమీపంలోని రాజపుష్ప కన్‌స్ట్రక్షన్ సమీపంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి.. వేగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ (18) అనే విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అదే వాహనంలోని హేమ సాయి (19), వివేక్ (19), సృజన (18), కార్తికేయ (18), హర్ష (19) అనే ఐదురుగు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో హర్ష సాయి పరిస్థితి విషమంగా ఉంది.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

## పర్వతగిరి మండలంలో ఎమ్మెల్యే నాగరాజు సుడిగాలి పర్యటన









నమస్తే హైదరాబాద్ : :పలు కారణాల వల్ల మృతి చెందిన మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.మంగళవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన కొంకపాక మాజీ ఎంపిటిసి కరిమళ్ళ మోహన్ రావు అల్లుడు దుగ్యాల నవీన్ కుమార్ అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు హనుమకొండ స్నేహ నగర్ లోని మృతుడి నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.అదేవిదంగా మండలంలోని రోళ్లకల్లు తండాకు చెందిన బానోతు సువాలి సోమవారం గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్యాల వసంతరావు సోమవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్,నాయకులు శ్రీరాం, ముదురుకోళ్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రశ్నించే స్థాయికి ఎదగాలి

## కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కే ప్రతాప్ రెడ్డి

## స్పందన ఆశ్రమంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నమస్తే హైదరాబాద్ : :మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కే ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆద్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ సమీపంలోని స్పందన మానసిక దివ్యాంగుల, భధిరుల ఆశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే.ప్రతాప్ రెడ్డి,గౌరవ అతిధులుగా కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు కే అనితా రెడ్డి పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం స్పందన లో పని చేసే ప్రిన్సిపాల్ సుచరిత,టీచర్స్ వసుధ,హరిత,కేయూ కంప్యూటర్ సైన్స్ హెడ్ బి.రమ,ఏ.ఎస్.ఎమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుకుమారి లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తించి ఉమెన్ ఎక్సిలెన్సి సర్టిఫికేట్ అందజేసి శాలువా కప్పి ఘనంగా అతిధులు సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక ఎదుగుదల సమాజ,కుటుంబ సహకారం లభించిన నాడే మహిళా దినోత్సవాలకు సార్థకత చేకూరుతుందని అదే నిజమైన మహిళా సాధికారత అన్నారు. సాధారణ విద్యార్థులకు భోదించడం కంటే కూడా మానసిక దివ్యాంగులకు బోధించటం చాలా గొప్ప విషయమని ఎంతో ఓర్పు,నేర్పు,ప్రేమ, సహనం ఉంటేనే అది సాధ్యపడుతుందని అలా బోధించే ఉపాధ్యాయ వృత్తిని గౌరవవించి సన్మానించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఇది నిజమైన






మహిళా దినోత్సవం,నిజమైన గుర్తింపు అన్నారు,.స్త్రీ లేనిది సృష్టి లేదని,అన్ని రంగాలలో వారు ముందుంటున్నారని అన్నారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సేవా కార్యక్రమాలలో చాలా ముందుంటుందని,విభిన్న ప్రత్యేక సేవలు అందించే వారి గుర్తించి ఈ కార్యక్రమం కల్మషం ఎరుగని పిల్లల మద్య జరుపడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని వారిని ప్రేమతో చూసుకుని బోధించే వారిని సన్మానించడం మనకు గౌరవ ప్రధం అన్నారు.మహిళాభివృద్దిలోనే దేశ ప్రగతి దాగి ఉందని,మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏది లేదని అన్నారు.అనంతరం పిల్లలు డాన్సులు చేసి పాటలు పాడారు.పిల్లలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి సుధాకర్,సురేష్ లాల్, నవీన్,సుదర్శన్,రమ,సుకుమారి,చిర్ర రాజు, సుచరిత,వసుధ,హరిత,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత చిత్రపటానికి చెప్పుల దండ

## ప్రేమ పేరుతో నవ వధువుకు మాయమాటలు



నమస్తే హైదరాబాద్ : :ప్రేమ పేరుతో నవ వధువుకు మాయమాటలు చెప్పిన బీజేపీ నాయకుడు తనతో తీసుకు వెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది.ఈ ఘటన నార్సింగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.లంగర్‌హౌస్‌కి చెందిన మౌనికకి అత్తాపూర్‌కి చెందిన శివరామకృష్ణతో ఏడు రోజుల క్రితం వివాహం జరిగింది.అయితే గోల్కొండకు చెందిన గురజాల అరవింద్‌తో మౌనికకు పరిచయం ఉంది.ఈ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే అరవింద్‌కు వివాహమై ఓ పాప ఉంది.ప్రేమ మత్తులో ఉన్న అరవింద్ మౌనికను బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం వద్దకు పిలిచి మాయమాటలు చెప్పి ఆమెను అక్కడి నుంచి తీసుకొని వెళ్లిపోయాడు. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన బీజేపీ నాయకుడు అరవింద్ 7 రోజుల క్రితం వివాహమైన నవ వధువును ప్రేమ పేరుతో ఎత్తుకెళ్లిపోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇదే విషయమై కుటుంబ సభ్యులు నార్సింగ్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉంటే బీజేపీ నాయకుడి నిర్వాకంపై కాలనీ వాసులు మండి పడ్డారు.అరవింద్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన వ్యక్తం చేశారు.

అరవింద్ ఫోటోకు చెప్పుల దండ

అయితే 15 రోజుల కింద ఆ యువతికి అత్తాపూర్ కు చెందిన మరో యువకుడితో వివాహమైంది.ఈ క్రమంలో మూడురోజుల కింద అరవింద్ బండ్లగూడ సమీపంలోని ఆర మైసమ్మ ఆలయం వద్దకు ఆ యువతిని పిలిపించి అక్కడినుంచి ఆమెను తీసుకుని పారిపోయాడు.యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సోమవారం లంగర్ హౌస్ లో అరవింద్ ఫోటోకు చెప్పుల దండ వేసి నిరసన చేపట్టారు. స్థానికంగా ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# వరంగల్ క్యూర్ వెల్ హాస్పిటల్ లో దారుణం







- వైద్యం వికటించి బాలింత మృతి
- మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ మృతురాలి కుటుంబ సభ్యుల ఆందోళన
- ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు
- ఆసుపత్రి గేటు మూసివేసి ఎవరిని లోపలికి అనుమతించని వైనం





నమస్తే హైదరాబాద్ : :వరంగల్ ఎంజీఎం సమీపంలోని క్యూర్ వెల్ ప్రసూతి ఆసుపత్రిలో దారుణం చోటుచేసుకుంది.కాన్పు కోసం క్యూర్ వెల్ ఆసుపత్రికి వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆసుపత్రిలో జరిగింది.వివరాలలోకెళితే హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీసర గ్రామానికి చెందిన జినుకల ప్రవళిక (25) నిండు గర్భంతో కాన్పు కోసం ఆదివారం రాత్రి 8 గంటలకు క్యుర్ వెల్ ఆసుపత్రిలో అడ్మిట్ అయింది.గర్భిణీకి అన్ని రకాల పరీక్షలు చేసి సోమవారం ఉదయం 9 గంటలకి డెలివరీ కోసం ఆపరేషన్ థియేటర్ కి తీసుకెళ్లారు.10 గంటలకు ఆపరేషన్ సక్సెస్ అయింది ఆడపిల్ల పుట్టింది తల్లి,బిడ్డ క్షేమంగానే ఉన్నారని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. అర్థగంట గడవకముందే ప్రవళికకు తీవ్ర రక్త స్రావం కావడం ప్రారంభమైంది.వెంటనే వైద్యులు మరల ఆపరేషన్ థియేటర్కు తీసుకెళ్లి సుమారు 15 యూనిట్ల రక్తము ఎక్కించడం జరిగింది.అయినను రక్తస్రావం అదుపులోకి రాకపోవడంతో వైద్యులు ప్రవళిక కు గర్భసంచి తొలగిస్తేనే ఎలాంటి ప్రాణాపాయం ఉండదని కుటుంబ సభ్యుల చేత బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు.రాత్రి 8 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులకు చెప్పకుండా అంబులెన్స్ ను రప్పించి ప్రవళికను హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు.దీంతో భయాందోళనకు గురైన ప్రవళిక సోదరుడు ప్రవీణ్ మా అక్కను చెప్పకుండా ఎక్కడకు తీసుకువెళు తున్నారని హుటాహుటిన అంబులెన్స్ వద్దకు పరిగెత్తే క్రమంలో మెట్ల పైనుంచి జారిపడి కాలు విరగడం జరిగింది.అయినా ఆస్పత్రి యాజమాన్యం పట్టించుకోకుండా ప్రవళికను హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు.తీరా అక్కడికెళ్లాక ప్రవళిక మరణించిందని వైద్యులు తెలిపారు.దీంతో ఆందోళనకు గురైన ప్రవళిక భర్త రాజు, తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు క్యూర్ వెల్ ఆస్పత్రి వైద్యులను అడగగా మాకు ఏమీ సంబంధం లేదు అన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు.ఖచ్చితంగా ఇది వైద్యుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు మాకు సరైన న్యాయం చేయాలని ఆస్పత్రి నందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.వరంగల్ ఏసిపి నందిరం నాయక్ ఆసుపత్రి వద్దకు వచ్చి ఏలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు. ప్రస్తుతం మృతురాలి కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యంతో చర్చలు చేస్తున్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

- పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా పంటకు సాగునీరు అందేలా కృషి చేస్తా
- వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







నమస్తే హైదరాబాద్ : పర్వతగిరి రిజర్వాయర్ ఆయకట్టు రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలోని 0.2 పర్వతగిరి రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు తమ పంట పొలాలకు నీళ్లు అందడం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రిజర్వాయర్ సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేయడంతో ఇరిగేషన్ అధికారులను మందలించి సంబంధిత ఉన్నతాధికారులతో,జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని,త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా నీళ్ళు అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,మండల,గ్రామ స్థాయి నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

నమస్తే హైదరాబాద్ : :ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు సోమవారం మృతి చెందాడు.ప్రమాదం పట్ల వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి గ్రామానికి చెందిన కుంట రాజు తన స్నేహితుడు అయిన వేముల కిరణ్ మృతుని యొక్క టీవీఎస్ టూవీలర్ బైక్ పై తన స్నేహితుడుతో కలిసి ఈనెల ఆరు తేదీన కిరణ్ నడుపుచుండగా వర్ధన్నపేటకు వచ్చి పని ముగించుకుని మరల రాయపర్తికి వెళ్తుండగా రాత్రి 7:30 గంటలకు వర్ధన్నపేట శివారు సాయిబాబా దేవస్థానం ముందు చేరుకోగానే వేముల కిరణ్ అతివేగంగా అజాగ్రత్తగా వాహనం నడిపి ఎదురుగా వస్తున్న లారీ లైటింగ్ హెడ్లైట్ ఫోకస్ కు సడన్ బ్రేక్ వేయడం వలన వెనకాల కూర్చున్న కుంట రాజు ఎగిరి ముందు రోడ్డుపై పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి.దీంతో తీవ్ర రక్తస్రావంలో ఉన్న రాజుని,కిరణ్ 108 అంబులెన్స్ ద్వారా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి అక్కడ నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ లోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం సుమారు ఐదు గంటలకు మరణించినట్లు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రసాద్ కు అభినందనల వెల్లువ

### వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని





నమస్తే హైదరాబాద్ : :యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్ కు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భానుప్రసాద్ స్వాతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని భానుప్రసాద్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేరుకొని దంపతులను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, మాజీ ఎంపీటీసీ సురారాపు నిరంజన్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు విలసారపు వెంకట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి, మక్బుధ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేశాకే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి

నమస్తే హైదరాబాద్ : :సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు.మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ,మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై దీక్షలు ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో బుధవారం నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు ఉద్యోగ ఫలితాలను విడుదల చేయకూడదని డిమాండ్ చేస్తూ వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ,ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి,ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మైదం రంజిత్ మాదిగ,జంగిల్ భాస్కర్ మాదిగ,మాసాని సుధాకర్ మాదిగ,మాసాని రవీందర్ మాదిగ,జనగామ చంద్రమౌళి మాదిగ, ముత్యాల నరేందర్ మాదిగ,డెక్క దేవేందర్ మాదిగ, గోలి రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## 16న సీఎం స్టేషన్ ఘనపూర్ పర్యటనను విజయవంతం చేయాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సీఎం సభకు 4రోజుల సమయం మాత్రమే ఉంది
- శంకుస్థాపనలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు 14వ తేదీ సాయంత్రంలోగ పూర్తి కావాలి
- ప్రణాళికబద్ధంగా కార్యాచరణ రూపొందించుకోవాలి
- కింది స్థాయి వరకు అధికారుల పర్యవేక్షణ ఉండాలి





నమస్తే హైదరాబాద్ : :శంకుస్థాపనలకు సంబంధించిన శిలాఫలకాలు,డిజైన్ నమూనాలు ఇతరాత్ర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా,అదనపు కలెక్టర్లు,డీసీపీ లతో కలిసి జిల్లా అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ 14వ తేదీ సాయంత్రంలోగ శంకుస్థాపనలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని,ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిచేసుకోవడానికి వెసులుబాటు ఉంటుందని అన్నారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి గాని,కలెక్టర్ దృష్టికి గాని తీసుకురావాలని అధికారులకు సూచించారు.16వ తేదీ మధ్యాహ్నం 12:00గంటలకు ముఖ్యమంత్రి ఘనపూర్ సభా స్థలికి చేరుకుంటారని 12:30 గంటల నుండి 01:00 గంటల వరకు శంకుస్థాపనలు,01:00 గంటల నుండి 02:30గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు.శంకుస్థాపనలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు శిలాఫలకాలు,డిజైన్ నమూనాల వంటి ఏర్పాట్లు చేసుకోవాలని,అలాగే ప్రోటోకల్ కు కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని అన్నారు.ఇంకా కేవలం 4రోజుల సమయం మాత్రమే ఉన్నందున అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సభా ఏర్పాట్లకు సంబంధించి డయాస్,సభా ప్రాంగణం,హెలిప్యాడ్,వీవీఐపీ పార్కింగ్,ఆయా మండలాల నుండి వచ్చే వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది రాకుండ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని తెలిపారు.ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా కింది స్థాయివరకు పర్యవేక్షణతో పని చేయాలని తెలిపారు.ఇందుకు జిల్లా అధికారులు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,పోలీస్ అధికారులు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళా పోరాటాలు వర్ధిల్లాలి





నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని అసోసియేషన్ కార్యాలయంలో డి జ్యోతి రమణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలుగా (ప్రజాస్వామిక రచయితల సంఘం)అనిశెట్టి రజిత,(టిపిఎఫ్) బి రమాదేవి లు హాజరు కాగా,వేదిక పైన జిల్లా కమిటీ సభ్యులు సుమ,రాజ కొమురమ్మలు హాజరయ్యారు.ప్రధాన వక్తలు అనిశెట్టి రజిత,బి రమాదేవిలు తమ ప్రసంగంలో ఈరోజును శ్రామిక మహిళా పోరాట దినంగా వ్యవహరించాలని కోరారు.మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి ఫూలే మహిళల విద్య కొరకు,అభివృద్ధి కొరకు కృషి చేసిన విధానాన్ని వివరించారు.ఇప్పటికీ కూడా మహిళలు పూర్తి సాధికారత సాధించలేదని,అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ, కుటుంబంలో తగిన స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు లేకుండా వుంటున్నారని,మహిళలు చైతన్యవంతులు అయితేనే ఈ దేశం,సమాజం అభివృద్ధి దిశలో పయనిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరస్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్,వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు,ఎన్ సదానందం, గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య,హనుమకొండ సహా అధ్యక్షులు కె సమ్మారెడ్డి,సుకుమార్ రెడ్డి, సింగారెడ్డి,సత్యనారాయణ,శ్యాంసుందర్ రెడ్డి, తదితరులతో పాటు 50 మంది మహిళా పెన్షనర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.శ్రామిక మహిళల పోరాటాలకు సంఘీభావం తెలపాలి. సమాన పనికి,సమాన వేతనం కొరకు కృషి చేయాలి.మహిళా పెన్షనర్లు నేటి యువతకు సరైన మార్గదర్శకం చేయాలి.మహిళా సాధికారత కొరకు జరిగే ఉద్యమాలలో పాల్గొనాలి.లింగ వివక్షతను వ్యతిరేకిస్తూ,లింగ సమానత్వం కొరకు ఉద్యమించాలని తీర్మానం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నా

- నియోజకవర్గప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తా
- జఫర్ గడ్ మండలంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు తీసుకువస్తా
- జఫర్ గడ్ మండలంలో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
- ఈ నెల 16న సీఎంతో 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అనంతరం భారీ భాహిరంగ సభలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- బహిరంగ సభకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తరలిరావాలి
- మహిళలు,రైతులను పెద్ద సంఖ్యలో తీసుకురావాలి
- భారీ జన సమీకరణతో సీఎం కు ఘనస్వాగతం పలకాలి





నమస్తే హైదరాబాద్ : :16వ తేదీన నిర్వహించే భారీ బహిరంగ సభ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ దిశను మార్చే సభ,అభివృద్ధికి దోహదం చేసే సభ అని కావున నియోజకవర్గప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.జఫర్ గడ్ మండల కేంద్రంలో జఫర్ గడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చందుకు,నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు,ప్రతి గ్రామానికి బీటిరోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులను చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లపైగా నిధులు తీసుకువచ్చానని తెలిపారు.ఈ 800కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసి అత్యధిక నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మనందరం ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేసి నియోజకవర్గంలో మన బలంఏంటో చూపించాలని అన్నారు.ఇంకా 4రోజుల సమయం మాత్రమే ఉందని కావున ఏ గ్రామంలోని నాయకులు ఆ గ్రామంలో మహిళలు,రైతులను పెద్ద సంఖ్యలో తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ సభ మన నియోజకవర్గ దిశను మార్చే సభ అని కావున ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందు ఉండి నడవాలని,మనందరం కలిసి 16న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన పిఏసిఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా





నమస్తే హైదరాబాద్ : :క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు వర్ధన్నపేట పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలు బండౌతపురం గ్రామ యూత్,అంబేద్కర్ యూత్ సభ్యులకు వర్ధన్నపేట పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చీటూరి అశోక్ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు చీటూరి రాజు,గ్రామ మాజీ సర్పంచ్ దానియేలు,సలీమ్,శివ కుమార్,సృజన,నరేష్, సుధీర్,అభిషేక్,మణి,తదితరులు పాల్గొన్నారు.

## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లింపు





నమస్తే హైదరాబాద్ : :మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దర్శించుకున్నారు.మంగళవారం శ్రీ సమ్మక్క – సారలమ్మ ములుగు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మేడారం సమ్మక్క సారలమ్మకు మొక్కులు,నిలువెత్తు బంగారం సమర్పించి,అమ్మవారిని దర్శించుకున్నార.మంత్రి సీతక్క,శ్రీ సమ్మక్కసారలమ్మల ప్రాశస్త్యం గురించీ గవర్నర్ కు వివరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి,గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని,గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం,పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.ఆయన వెంట రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్,ఏటూరునాగారం,ఐటీడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తదితరులున్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో 15,16వ డివిజన్,గీసుగొండ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలు నిలుస్తున్నాయని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమని తెలిపారు.

## టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని ని కలిసిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి



నమస్తే హైదరాబాద్ : నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయిన తూల్ల రవి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు ఛైర్మన్ మార్నేని రవీందర్ రావును కలిశారు. మంగళవారం హనుమకొండలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు ఛైర్మన్ మార్నేని రవీందర్ రావును కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ల్యాబర్తి మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, ఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## కూర్చొన్న కొమ్మనే నరుక్కోవద్దు..

ఈ మధ్యకాలంలో రష్మిక మందన్న గురించి వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. వరుస విషయాలతో దూసుకుపోతున్న రష్మిక పై కర్ణాటకలో ఓ ఎమ్మెల్యే చేసిన కామెంట్స్ పెద్ద దుమారాన్నే రేపాయి. ఎమ్మెల్యే రవికుమార్ గనిగ ఇటీవల రష్మిక పై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలి అంటూ పెద్ద దుమారం రేపాడు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్ణాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మిక బెంగళూరు వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు అంగీకరించలేదని అన్నారు. ఆమెకి కెరీర్ ఇచ్చిన ఇండస్ట్రీని ఆమె గౌరవం ఇవ్వడం లేదు. రష్మికాకు తగిన గుణపాఠం చెప్పాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరు కావాలని కోరుతూ ఎన్నోసార్లు రష్మికాను సంప్రదించాం. కానీ ఆమె అందుకు ఒప్పుకోవడం లేదు. నాకు కర్ణాటకు వచ్చే సమయం లేదు.. నా ఇల్లు హైదరాబాద్ లో ఉంది అని అంటుంది. అంతే కాదు కర్ణాటక ఎక్కడో కూడా నాకు తెలియదు అన్నట్లు ఆమె మాట్లాడింది అని ఆయన అన్నారు. కాగా రష్మిక మందన్నకు తగిన భద్రత కల్పించాలని కోరుతూ కోడల జాతీయ మండలి అధ్యక్షుడు ఎన్‌యు నాచప్ప కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్ర హోంమంత్రి పరమేశ్వర్‌లకు లేఖ రాశారు.తాజాగా ఎమ్మెల్యే రవికుమార్ గనిగ వివరణ ఇచ్చారు. తాను రష్మికాను అనలేదు అని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. రీసెంట్ గా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రష్మికను వ్యక్తిగతంగా విమర్శించాలన్నది తన ఉద్దేశం కాదని తెలిపారు. కానీ ఆమెకు గుణపాఠం చెప్పాలని నేను అన్నాను.. దాని అర్థం ఆమెకు జీవిత పాఠాలు నేర్పాలని తప్ప.. ఆమెపై వ్యక్తిగతంగా దాడి చేయడం అని కాదు. ఆమెను మీరు కూర్చొన్న కొమ్మనే నరుక్కోవద్దు అని నేను అన్నాను. మా రాష్ట్ర కార్యక్రమానికి రష్మికను ఆహ్వానిస్తే ఆమె రాలేదు. ఈ రాష్ట్రంలో పుట్టి పెరిగారు. ఆ రాష్ట్రానికి మద్దతుగా నిలబడండి అని అన్నాను అని చెప్పుకొచ్చారు. అలాగే నేను నా మాటలకు కట్టుబడి ఉన్నాను. మా రాష్ట్రం, మా భూమి, మా కన్నడ భాషను కచ్చితంగా గౌరవించాల్సిందే.. అని ఆయన అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



## మూడు రోజులు మీ స్మార్ట్‌ఫోన్‌కు దూరంగా ఉంటే.. మెదడులో జరిగే మార్పు ఇదే!



చేతిలోకి స్మార్ట్ ఫోన్ వచ్చాక మన ప్రపంచం ఒక్కసారిగా మారిపోయింది. తిండి తిప్పలుమాని ఫోన్‌కే అతుక్కుపోతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇలా స్మార్ట్‌ఫోన్‌కు అడిక్టవడంతో రకరకాల ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. దీని నుంచి బయటపడాలంటే వరుసగా మూడు రోజులు ఫోన్‌కు దూరంగా ఉండేందుకు ప్రయత్నించండి. ఇలా చేస్తే ఏం జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇది అసాధ్యంగా అనిపించినప్పటికీ, ఇటీవలి సర్వేలో కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడైనాయి. స్మార్ట్‌ఫోన్‌ను వరుసగా మూడు రోజులు ఉపయోగించకపోతే, మెదడులోని ప్రతి కణం అద్భుతమైన వేగంతో పనిచేస్తుందట. కంప్యూటర్‌ను రీస్టార్ట్ చేసినప్పుడు మునుపటి కంటే మెరుగ్గా పనిచేసినట్లే, మెదడు మూడు రోజుల్లో తనంతట తానుగా రీబూట్ అవుతుందని నిపుణులు అంటున్నారు.నేటి స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడిన జీవనశైలి కారణంగా మనం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు మన చేతుల్లో సెల్ ఫోన్లు ఉంటున్నాయి. కనీసం నిద్ర సమయంలోనైనా చాలా మంది ఫోన్లను దూరంగా ఉంచాలని అనుకున్నా, ఎక్కువసేపు వాటిని దూరంగా ఉంచలేని పరిస్థితికి దిగజారిపోతున్నారు. ఎందుకంటే ధూమపాన వ్యసనం లాగే, స్మార్ట్‌ఫోన్ వ్యసనం కూడా ఒక రకమైన వ్యసనంగా మారిపోతుంది. కానీ ఇటీవలి అధ్యయనం ప్రకారం.. ఫోన్‌కు మూడు రోజులు దూరంగా ఉంటే, మెదడు స్వయంగా రీబూట్ అవుతుందని తేలింది. అంతేకాకుండా ఫోన్‌పై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.
మానవ మెదడుపై కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌ల ప్రభావాలపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం.. అధిక స్మార్ట్‌ఫోన్ వ్యసనం మెదడు సాధారణ పెరుగుదల, అంతర్గత రసాయన విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారికి అత్యవసర కారణాలకు తప్ప మిగతా ఎవరికీ 72 గంటల పాటు స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించడానికి అనుమతించబడలేదు. కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి, అత్యవసర పరిస్థితుల్లో ఒకటి లేదా రెండు కాల్స్ తప్ప వారందరికీ ఫోన్లు దూరంగా ఉంచారు. జైలులో ఖైదీల మాదిరిగానే కఠినంగా ఈ రూల్ అమలు చేశారు. స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించడానికి అనుమతించకపోతే వినియోగదారులు ప్రవర్తించే విధానం, ధూమపానం, మద్యం సేవించడానికి అనుమతించనప్పుడు ప్రవర్తించే విధానానికి చాలా పోలి ఉన్నట్లు పరిశోధకులు గమనించారు.18-30 సంవత్సరాల వయస్సు గల 25 మంది వ్యక్తులు 72 గంటల పాటు తమ ఫోన్‌లను ఉపయోగించకుండా నిషేధించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో చాలా మందికి గేమింగ్ అలవాటు ఉంది. వీరి ఆహారపు అలవాట్లు, మానసిక స్థితి, భావోద్వేగాలను నియంత్రించే మెదడు రసాయనాలు డోపమైన్ లేదా సెరోటోనిన్ స్రావంలో తేడాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అనవసరంగా ఆందోళన చెందడం, కొంతమందికి అధికంగా ఆకలిగా ఉండటం, మరికొందరు పూర్తిగా సైలెంట్ అయిపోవడం వంటి లక్షణాలు మితిమీరిన స్మార్ట్‌ఫోన్ వ్యసనం కారణంగా కనిపిస్తున్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. అయితే ఫోన్‌ను ఉపయోగించని మూడు రోజుల తర్వాత, మెదడు మళ్ళీ దానంతట అదే సాధారణంగా పనిచేయగలుగుతుండటం, మెదడు తనను తాను రీబూట్ చేసుకోవడం గమనించినట్లు ఈ అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకులు వివరించారు.

## వీటిని కొని పెట్రోలు ఖర్చుకు టాటా చెప్పేయ్యండి.



బెంగళూరుకు చెందిన ప్రముఖ స్టార్టప్ అయిన అల్ట్రావయొలెట్ కంపెనీ ఎలక్ట్రిక్ బైక్ లను విడుదల చేస్తుంది. ఈ విభాగంలో తన మార్కెట్ ను పెంచుకునే దిశగా తొలిసారిగా టెస్సెరాక్ట్ పేరుతో ఎల????క్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేసింది. దీని ద్వారా అథర్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్ కంపెనీలకు పోటీ ఇస్తోంది. కాగా.. కొత్త స్కూటర్‌ను డైనమిక్ రీజెన్ సిస్టమ్ తో తీసుకువచ్చారు. దీనిలో 6 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. దీన్ని పూర్తిగా రీచార్జ్ చేస్తే సుమారు 261 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. అల్ట్రావయొలెట్ టెస్సెరాక్ట్ స్కూటర్‌ను మొదటి పదివేల మంది కొనుగోలుదారులకు రూ.1.20 లక్షలకు అందజేస్తారు. తదుపరి 50 వేల మందికి రూ.1.30 లక్షల చొప్పున విక్రయిస్తారు. అనంతరం దీని ధరను రూ.1.45 లక్షలుగా నిర్ధారిస్తారు. అదే తుది ధర అవుతుంది. గంటకు గరిష్టంగా 125 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టే ఈ స్కూటర్ కేవలం 2.9 సెకన్లలో 60 కిలోమీటర్ల వేగం అందుకుంటుంది.అల్ట్రావయొలెట్ కంపెనీ మొదటి రోడ్ లీగల్ ఎలక్ట్రిక్ ఎండ్యూరో మోటారు సైకిల్ అయిన షాక్ వేర్ ను కూడా విడుదల చేసింది. 4 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ బైక్ సుమారు 165 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ముఖ్యంగా అడ్వెంచర్ ఔత్సాహికుల కోసం దీన్ని విడుదల చేశారు. గంటకు గరిష్టంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం 2.9 సెకన్లలోనే 60 కిలోమీటర్ల వేగం అందుకుంటుంది. ఈ బైక్‌ను మొదటి వెయ్యిమంది కొనుగోలు దారులకు రూ.1.50 లక్షలు అందజేస్తారు. ఆ తర్వాత కొనుగోలు చేసేవారు మాత్రం రూ.1.75 లక్షలు ఖర్చు పెట్టాల్సిందే. దీని ప్రత్యేకతల విషయానికి వస్తే లాంగ్ ట్రావెల్ సస్పెన్షన్, వైర్ స్పోక్ వీల్స్, డ్యూయల్ పర్పస్ టైర్లు ఆకట్టుకుంటున్నాయి. అన్ని రకాల ప్రదేశాల్లో రైడింగ్ చేయవచ్చు. స్విచబుల్ డ్యూయల్ చానల్ ఏబీఎస్, నాలుగు ట్రాక్షన్ కంట్రోల్ మోడ్ లు, ఆరు లెవెల్స్ రీజనరేటివ్ బ్రేకింగ్ తదితర అధునాత ఫీచర్లు కూడా అమర్చారు. కాగా.. టాస్సెరాక్ట్, షాక్ వేవ్ ఈవీల డెలివరీలు 2026 మొదటిలో ప్రారంభమవుతాయి.

## పదిరోజుల ముందే ప్రాక్టీస్ మొదలెట్టిన కావ్య పాప కుర్రోడు.



క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 మరికొద్ది రోజుల్లోనే మొదలుకానుంది. ఇటీవల జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో ఆటగాళ్లు ఇప్పుడు తమ ఫ్రాంచైజీల కోసం సిద్ధమవుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో బిజీగా ఉన్న భారత ఆటగాళ్లు మళ్లీ ఐపీఎల్ మూడ్‌లోకి వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ లీగ్‌లో కొత్త ఆటగాళ్లు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఉత్సాహంగా ఉన్నారు.ఐపీఎల్ అనేది టీమిండియాలో అడుగుపెట్టే యువ క్రికెటర్లకు మంచి వేదిక. ప్రతి సీజన్‌లోనూ ప్రతిభ చూపించిన ఆటగాళ్లకు బీసీసీఐ నుంచి జాతీయ జట్టులో అవకాశాలు లభించాయి. గత సీజన్లలో అభిషేక్ శర్మ, రింకూ సింగ్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్, ఉమ్రాన్ మాలిక్ లాంటి యువ ఆటగాళ్లు ఐపీఎల్‌లో మెరిసి టీమిండియాలో చోటు సంపాదించుకున్నారు.అభిషేక్ శర్మ గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఓపెనర్‌గా అదరగొట్టాడు. బౌలర్లను చితకబాది అందరి దృష్టిని ఆకర్షించాడు. ట్రావిస్ హెడ్ తో కలిసి ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని బలంగా నిలిపి సన్‌రైజర్స్‌ను ఫైనల్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించాడు. ఐపీఎల్ 2024లో అభిషేక్ శర్మ 16 ఇన్నింగ్స్‌లు ఆడి 484 పరుగులు చేశాడు. అతని అత్యధిక స్కోర్ 75, స్ట్రైక్ రేట్ 204.21. మొత్తం 42 సిక్స్‌లు బాదాడు. అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో పదో స్థానంలో నిలిచాడు.ఐపీఎల్ 2025 కోసం అభిషేక్ శర్మ ఇప్పటికే సన్‌రైజర్స్ శిబిరానికి చేరి ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. తన ఫేవరెట్ సిక్సర్లపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. ఈ సీజన్‌లోనూ రాణించి సన్‌రైజర్స్‌ను ఫైనల్‌కు చేర్చాలని అభిమానులు ఆశిస్తున్నారు. మార్చి 23న రాజస్థాన్ రాయల్స్‌తో సన్‌రైజర్స్ తొలి మ్యాచ్ ఆడనుంది.అభిషేక్ శర్మ టీమిండియా టీ20 జట్టులో స్థానం దక్కించుకుని తన టాలెంట్ నిరూపించుకున్నాడు. తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాదిన అభిషేక్, ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లోనూ సెంచరీ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇప్పటివరకు 17 టీ20 మ్యాచ్‌ల్లో 535 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగిస్తాడా? అనేది చూడాలి!ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్‌తో ఆడనుంది. అభిమానులు ఇప్పటికే అభిషేక్ నుంచి అద్భుత ప్రదర్శన ఆశిస్తున్నారు. గత సీజన్‌లో అతను 42 సిక్సర్లు బాది, 484 పరుగులతో టాప్ స్కోరర్లలో ఒకడిగా నిలిచాడు

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 12-03-25 (4).pmd 8 3/12/2025, 1:17 AM